నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

మంగళవారం 7 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 7, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES

## నేడు పెద్దపల్లి జిల్లాకు గులాబీ బాస్

- మంథని, పెద్దపల్లిలో ప్రజా ఆశీర్వాద సభలకు హాజరు
- రెండు నియోజకవర్గాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి
- సభా స్థలాలను పరిశీలించిన బీఆర్ఎస్ అభ్యర్థులు దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధూకర్

.. 2లో

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మంగళవారం పెద్దపల్లి జిల్లాకు రానున్నారు. మంథని, పెద్దపల్లిలో పార్టీ అభ్యర్థులు పుట్ట మధూకర్, దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొననున్నారు. మంథని-గోదావరిఖని ప్రధాన రహదారి వెంట భారత్ పెట్రోల్ పంపు సమీపంలో పెద్దపల్లి జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో సభలు జరుగనున్నాయి. కాగా, ఒక్కో సభలో సుమారు 50 వేలకు పైగా ప్రజలు రానున్న నేపథ్యంలో పార్టీ నాయకులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

**- పెద్దపల్లి, నవంబర్ 6(నమస్తే తెలంగాణ)**



వేములవాడ ఐబీపీ గ్యాస్ గోదాం మైదానంలో నిర్వహించిన యువ సమ్మేళనానికి తరలివచ్చిన యువకులు, పార్టీ శ్రేణులు, ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్





# గెలిచేది మనమే..

## సీఎం అయ్యేది కేసీఆరే

..11లో

‘కాంగ్రెస్ రాష్ట్రాన్ని అరవై ఏండ్లు పాలించి ఒరగబెట్టిందేమీ లేదు. ప్రజలను నిండా ముంచి, అరిగోసపెట్టింది. వాళ్లు చేయని అభివృద్ధిని కేసీఆర్ పదేండ్లలో చేసినందుకు పగబట్టింది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఢిల్లీ, కర్ణాటక, గుజరాత్‌ల నుంచి టూరిస్టులను దించుతున్నది. ఇంకా ఆపార్టీ నేతలు తియ్యటి మాటలు చెప్పుకుంటూ, ప్రజలను మోసం చేసేందుకు ఆరు గ్యారెంటీలంటూ వస్తున్నరు. ఎవరేం చేసినా గెలిచేది మనమే.. సీఎం అయ్యేది కేసీఆరే’ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. విరాట్ కోహ్లీ సెంచరీ కొట్టినట్లు మనం వందసీట్లు సాధించడం ఖాయమన్నారు. సోమవారం ఎల్లారెడ్డిపేట, వేములవాడ యువ ఆత్మీయ సమ్మేళనాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ‘నాకు సిరిసిల్ల మీద ఎం ఫీకర్ లేదు. మీరే నా ధైర్యం. నన్ను కాపాడేది మీరే. నన్ను గెలిపించేది మీరే’ అని సిరిసిల్ల ప్రజలపై విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక్కడి యువతకు రానున్న రోజుల్లో నైపుణ్య శిక్షణతో పాటు పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు కల్పిస్తానని భరోసానిచ్చారు. వేములవాడలో చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపిస్తే, నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తన భుజాలపై వేసుకుంటానని ప్రకటించారు.

**- సిరిసిల్ల/వేములవాడ/ఎల్లారెడ్డిపేట/తెలంగాణ చౌక్, నవంబర్ 6**

## మన సినిమా బ్లాక్ బాస్టర్.. ప్రతిపక్షాలది అట్టర్ ఫ్లాప్

- కేసీఆర్ అంటే ఒక భరోసా నమ్మకం
- కాంగ్రెస్ 60ఏండ్ల పాలనలో చేసిందేమీ లేదు
- ఇప్పుడు ఆరు గ్యారెంటీలంటూ మళ్లీ మోసం చేస్తోంది
- నాకు సిరిసిల్ల మీద ఏం ఫికర్ లేదు.. నన్ను కాపాడేది మీరే.. గెలిపించేది మీరే
- ఈ ప్రాంతాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా మారుస్తా
- వేములవాడ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటా
- రానున్న రోజుల్లో యువతకు నైపుణ్యశిక్షణ, పరిశ్రమలతో ఉపాధి కల్పిస్తా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- ఎల్లారెడ్డిపేట, వేములవాడలో యువ ఆత్మీయ సమ్మేళనాలకు హాజరు

### యువత నడుం బిగించాలి



యువత భవిష్యత్తు కోసమే సీఎం కేసీఆర్ 23 ఏండ్ల క్రితం ఎందరో మేధావులను కూడగట్టి, కలుపుకొని ఉద్యమం చేసిండు. పదమూడేళ్లు కొట్లాడి రాష్ట్రాన్ని సాధించిండు. తొమ్మిదిన్నరేండ్లలోనే అద్భుతంగా మార్చిండు. తెచ్చుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిపితే కాంగ్రెస్, బీజేపీలు కండ్లుమండించుకుంటున్నయి. జీర్ణించుకోలేక అసత్యప్రచారాలు చేస్తున్నరు. మీ అందరికీ ఒకటే చెబుతున్న. ఎవరి మాటలూ నమ్మద్దు. చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి మరోసారి బీఆర్ఎస్‌కు పట్టంగట్టేలా యువత నడుంబిగించాలి. అభ్యర్థులను గెలిపించుకోవాలి.

**- బీ వినోద్‌కుమార్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు**

## కాంగ్రెస్ వస్తే పైరవీకారులదే రాజ్యం



..10లో

వెల్గటూర్: అంబారిపేటలో ధర్మపురి అభ్యర్థి కొప్పులకు తిలకం దిద్దుతున్న మహిళ

- గోసపెడుతరు.. ఆగం చేస్తరు
- 60 ఏండ్లు పాలించి ఏం చేశారో మనకు తెలియదా..?
- సీఎం కేసీఆరే మనకు శ్రీరామరక్ష
- ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- అంబారిపేట, గుల్లకోట చెర్లపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్ర

## విజయం మనదే

- ప్రజలంతా మన వెంటే ఉన్నరు



..10లో

మెట్‌పల్లి: పార్టీలో చేరిన యువకులతో కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

- కాంగ్రెస్, బీజేపీలతో అయ్యేది లేదు.. పోయేది లేదు
- కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- ఎమ్మెల్యేతో కలిసి మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నంలో వివిధ పార్టీల నాయకులకు పార్టీలోకి ఆహ్వానం

## వాళ్లు పనులు చేయరు.. చేయనివ్వరు



కలెక్టరేట్: జగిత్యాల అభ్యర్థి సంజయ్‌కుమార్‌కు బొట్టు పెడుతున్న మహిళ

- కాంగ్రెస్ నేతలు అభివృద్ధి నిరోధకులు
- నాడు రైతు బజార్‌కు చేయి అడ్డం పెట్టింది వాళ్లే
- తామే అభివృద్ధి చేసి అందుబాటులోకి తెచ్చాం
- మరొకసారి ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా
- జగిత్యాల అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్
- పెరుకపల్లెలో ప్రచారం